# అసమర్థుని జీవితయాత్ర

### "సురాజ్"

రుగుమీద కూర్చుని బీడీ దమ్ము లాగుతున్నాడు రామయ్య పంతులు. సందు చివార కునికిపాట్లు పడుతున్న పంచాయితీ బోర్డువాళ్ళ వీధిలాంతరుమీద దృష్టి నిలుపుతూ తలుపులు బార్లా తీసి వున్నాయి కేశిగాడు బెడ్రూములైటు గుడ్డి కాంతిలో కునికిపాట్లు పడుతూ అక్బరు పాఠాన్ని చదివిందే పదిసార్లు వల్లిస్తున్నాడు లోపల రామయ్య తిన్న పింగాణీ కంచంలో అన్నం వడ్డించుకుంటూ నరసమ్మ ఒక్కసారి కేక వేసింది. – 'ఓరే కేశీ! కునికిపాట్లు పడుతూ చదువుతే వళ్లు చీరెయ్య గలను!' అని

ఆ అరుపుతో వీధి లాంతరకేసి తదేక ధ్యానంతో చూస్తున్న రామయ్యా, గోడకి జార్లపడి నిద్రపోతూన్న కేశిగూడా ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చారు

రామయ్య హుషారు రెట్టించి బీడీదమ్ము లాగటం మొదలెట్టాడు కేశిగాడు నీళ్ళ ప్రవాహంలో "అక్బరు మొగలాయి రాజుల్లో గొప్పవాడు ఆయన హిందువులకీ ముస్లిములకీ నచ్చిన కొత్తమతమును స్థాపించెను పలువురు రాజస్త్రీలను వివాహము చేసుకొనెను" అంటూ సహంసహం మాటలు మింగేస్తూ చదవటం మొదలు పెట్టాడు నోట్లో ఆవకాయీ అన్నం కలిపిన ముద్ద పెట్టుకునే మళ్ళీ నరసమ్మ ఉరిమింది – "ఓయ్ వెధవ కేశీ! తురకాడు హిందువులను పెళ్లి చేసుకోడం – హిందువు తురకాళ్లని – వెధవలు వాళ్లు గొప్పవాళ్లా? అలాంటి ఫాజీకోర్లను గురించి చదువుతే, వీపు చీరేస్తా! అక్బరుట! – లుచ్ఛా" ఉన్న పళంగా నోట్లోవున్న ఆవకాయీ అన్నమూ ఎదురుగుండావున్న ఆవకాయి రాచ్చిప్పమీద, అన్నం గిన్నెమీదా కూడ దబుక్కున పడింది

విసుక్కుంటూ నరసమ్మ అంది "ఓరి దురదృష్టపు వెధవా! రేపు ఆవకాయీ, అన్నం కూడా లేవు చావు వెధవా! నిద్దర మత్తు మొద్దూ నా యెంగిలి దానిమీద పడింది"

ఏడుపు మొహం పెట్టుకుని, కనుబొమ్మలు చిట్లించుకుంటూ పుస్తకం మూసి కేశిగాడు నరసమ్మవున్న గదిలోకి వెళ్లాడు.

ఏడుపు స్వరంతో మాటలు సాన వేస్తూ "మరి చద్దిఅన్నం లేకపోతే స్కూలుకి వెళ్లే దెలాగే" యింకా కేశిగాడి మాట పూర్తికాలేదు నరసమ్మ తిట్టడం మొదలు పెట్టింది

"ఎంగిలి వెధవా! యిప్పణ్ణుంచీ యిట్లాంటి యేబ్రాసి పనులు చేస్తావట్రా! బడికి వెళ్లకపోతే బుర్ర గొరిగించుకుని యింట్లో కూచో! ఏబ్రాసీ! వెళ్లు పుస్తకం దగ్గర తగలడు – వెళ్లవేం!"

ఏడుపుస్వరం పెద్దది చేసి కేశిగాడన్నాడు – "అయితే మరి అక్బరుపాఠం చదవద్దన్నావు?"

"అలాంటి వెధవ చదువులు చెప్పే కుర్రాళ్ళని పాడుచేసేది వరసంకలనం! ఆడాళ్లూ మొగాళ్లూ ఎందుకూ పనికిరాకుండా పోడానికి"

"అయితే పాఠం చదువుతే పాడవుతారటే అమ్మ"

"ఏడిశావ్! మరి ఆ ముండ కుంతి ఏం చేసింది! పక్కింటి వెధవతో లేచిపోలేదూ! పాడుముండ! మన సంసార మర్యాదంతా మంట గలిపేశింది"

'కుంతి అక్కని తిడతావెందుకే అమ్మ! అది బావతో వెళ్లిపోయింది! బావ మంచివాడే అమ్మ! ఎంచక్క ఉంగరాల జుట్టూ, కళ్ళద్దాలూ—"

"వాళ్లగురించి మాట్లాడితే నోటికి వాతేస్తా వెధవా? బావ బాగుంటాట్ట! కాపవెధవ, బండివాడి కొప్పూ వాడూను కులం, గౌరవం తాహతూ! మరి కుంతికేం పొయ్యేకాలం! మిడిసిపడుతూండేది ముండ! ఏముంది దాని తల్లే అంత! శిరం టకపోయినా జీడికాదూ!"

"అమ్మోయ్! బావతమ్ముడు మొన్న మన గోడమీద జీడికి బంటెవరోయ్ అని రాసశాడే! పైగా నేను కొట్టపోతే మన అక్కయ్యే వాళ్ళ అన్నయ్యని తీసుకుపోయిందని అరుచుకుంటూ పారిపోయాడు! అమ్మ ఎక్కడేనా ఆడాళ్లు మొగాళ్లని తీసుకెడతారా!'

తింటూన్న కొత్తావకాయి అన్నం ఘాటూ, వాడి మాట్లధోరణీ సహించలేకపోయింది నరసమ్మ మంచినీళ్ల గ్లాసు చేతులోవుంటే దాన్ని వాడిమీదికి ఒవిసురు విసిరింది దెబ్బ తగిలిన చోట చేతులతో గట్టిగా పట్టుకుని గట్టిగా రాగాలు పెట్టుకుంటూ ఏడుస్తున్నాడు నరసమ్మ యింకా ఉక్రోషంలోనే "తెగులణిగిందా! చావు వెధవా!" అని అరుస్తోంది రామయ్య పంతులు విసుక్కుంటూ లోపలికి వచ్చాడు రక్తం చిపురుస్తూన్న కేశిగాడికాలు చూసి "వాడిమీద అలా విరుచుకు పడతావెందుకూ అమ్మ శక్తిలాగ! చూడు పసివాడికి రక్తం ఎలా చివురుస్తోందో! కాళ్లు విరగ్గొట్టెయ్ యిక నీకు కోపం తీరుతుందేమో! శనిలా నా ప్రాణానికి చుట్టుకున్నావ్!" విసుక్కుంటూ అన్నాడు

కుర్రాడి కాలుకి కొబ్బరినూని రాస్తూ, "పోయిపడుకో వెధవా! నీ ఖర్మ నా ఖర్మ యిలా కాలింది" అన్నాడు బాధగా రామయ్యపంతులు

ఇక అంతటితో నరసమ్మ నెత్తిమీద నీళ్ళకుండ పగిలింది రాగాలాపన చేస్తూ మొదలు పెట్టింది కంచంలో ఓచేయీ నెత్తిమీద మరో చెయ్యీ పెట్టుకుని హంగామా చేయటం మొదలు పెట్టింది "ఔను మరి శనిగ్రహాన్ని కానూ! తిట్టండి! మా వాళ్లు మీరు తిట్టడానికే నన్ను మీకిస్తే! మరి ఆడబ్రతుకు! ఏంజేస్తానూ! దాసీదానిలా యింట్లో చాకిరీ చేయటానికీ మీ చేత చీవాట్లూ చెప్పుదెబ్బలూ పడటానికీ నా బ్రతుకు అంకితంయిస్తే!"

ఇలా చిన్న విషయంతో ప్రారంభమై ఏడుపులూ పెడబొబ్బలూ పెరిగి పెరిగి పెద్దవై ఆ తింటూన్న అన్నం అలానే వుంచేసి అలకపాన్పు నరసమ్మచేరి వెక్కివెక్కి ఏడుస్తూ పడుకోవటమూ, రామయ్య పంతులు మరి పెదవేనా కదపకుండా అన్నీ సవరించి ఎంగిళ్లు సహితంలాగు చేసి తలుపులు జాగ్రత్తగా వేసుకుని పడుకోవటం అలవాటై పోయింది అది నరసమ్మకు అలవాటూ మిగతా పని యావత్తూ రామయ్యకు పరిపాటి ఎన్ని తిట్టుకున్నా తిమ్మకున్నా బుద్ధభగవానుడిలా, గు

(34-వ పేజీ చూడండి)

# అసమర్థుని జీవితయాత్ర

(8-వ పేజీ తరువాయి)

...ని రాతి దేముడిలా విననట్టు, తనని కొనట్టూ వుసులుకోవటం అలవాటు చేసుకున్నాడు అందుకే యీ ...యి దెబ్బ అంత రాద్ధాంతం తొలు లేకండా ...డిపేయటం నేర్చుకున్నాడు అయినా యీరోజున రామయ్య మనస్సుకి బాగా ...ష్టం తోచింది కాదుమరీ! పాపం! ...శిగాడు, పదేళ్ల కుర్రవధవ కాలువిరిగేలా ...గాసుతో కొట్టింది ఎంత మొండిదీ రాక్షసి కాకపోతే కొడుకుని జ్ఞానాజ్ఞాన విచక్షణ ...కని పసికందు రక్తం కళ్ళ చూడటానికి ...దానికి చేతులెట్లా వచ్చాయ్! పూర్వ జన్మలో ఏ భూతమో కాకపోతే రామయ్య ఏమేమో ఆలోచిస్తూన్నాడు ...శిగాడు కునుకుతీస్తూ కూడా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు వాడికేం తెలుస్తుంది పాపం! తల్లిలా రాక్షసి పట్టులేదు పాపం! అక్కయ్య అంటే పడిచస్తాడు. ...విటో ఆరక్త సంబంధం!

చెక్కిళ్ళమీదనించి యింకా కన్నీరు కారుతోంది కంచంలో ఆవకాయ అన్నంకూడా నీళ్లు కారుతోంది నరసమ్మ తీరువడిగా శోకాలాపన చేస్తోంది రామయ్యపంతులు కొడుకుని జోకొడుతూ న్నాడు కొత్తతమాయించింది నరసమ్మ బతుకు దేముడా అనుకున్నాడు రోజూ గా జరుగుతుందేమో అనుకున్న రామయ్య పంతులు ఆలోచనకి నిరాశ గావించి నరసమ్మ మామ్మూలుగా అన్నం తిండానికి ఉపక్రమించింది జేబులోంచి బీడీ, అగ్గిపెట్టె తీసుకొని బీడీ ముట్టించాడు అమ్మయ్య అని బరువుతీసినట్టుగా ఆకాశంలో బాగా విశదంగా కనిపిస్తోంది రామయ్యపంతులు ముఖం బాగా ముడతలు పడిపోయింది వయస్సులో కాకపోయినా కష్టాలలో వృద్ధుడైనాడు జీవితంలో గడిచే ప్రతిఘడియా అతనికి ఓ అమూల్యమైన అనుభవంగా పరిణమించింది అగ్గిపుల్ల చిన్న కాంతిలో పెరిగి, నెరసిన గడ్డమూ, సంస్కారంలేని జుట్టూ నుదుటిమీద విశదంగా కనుపించే గీతలూ, దైన్యమూ, జాలీ, కష్టమూ ఆ ఆకృతిలో జీవిస్తున్నాయేమో అనిపిస్తుంది నెరిసి వెండిలా వున్న వెంట్రుకలు ఆ కాంతిలో వింత రంగుల్ని వెదజల్లుతున్నయి అగ్గిపుల్ల ఆరిపోయింది రామయ్య అనుకున్నాడు మానవ జీవితంకూడా యింతేకదా అని రామయ్య పంతులు ఉత్తమసనాతన కుటుంబంలోనే పుట్టాడు మనిషిలో ఓర్పు, తాలిమి సంసారానుగతంగానే సంపాదించుకొన్నాడు అతను స్వతహాగా సంస్కారి కాకపోయినప్పటికి సంస్కారులను మెచ్చుకోవటం నేర్చుకొన్నాడు అతనికి కోపం రాదు అయినా కోపిరిని సహించగలుగుతున్నాడు అదే ఆ సంసారానికి ముఖ్యంగా నరసమ్మకి ఓ మహాప్రసాదంగాను, ఏగొడవా లేకుండా కూర్చుంది ఆటలు సాగుతున్నకొద్దీ, తన పట్టు నెగ్గుతున్నకొద్ది నరసమ్మ హంగామా, అట్టహాసమూ బాగా పెరుగుతున్నాయ్

మరి అదేంపుణ్యమో కాని కోపం, పట్టుదలనీ బాగా జీర్ణించుకుని మరీ పుట్టింది నరసమ్మ ఆరేళ్ళ ఆడపిల్లవున్నా యింటో పొయ్యిమీద కుంపవెక్కే దిక్కు లేదని రెండో పెళ్ళికి వప్పుకున్నాడు తనశోభనం నాడే తెలుసుకున్నాడు ఆయన అయిగు వందలూ పోసి యీ పిల్లని కట్టుకోవటం బుద్ధిపొరపాటని అయినా జరిగిపోయిందానికి విచారించకూడదని రామయ్యనమ్మకం పొద్దున్నపోయి మధ్యాహ్న భోజనానికి రావటం మళ్ళామధ్యాహ్నం ఓ అరగంట నడుంవాల్చి బళ్ళోకివెళ్ళటం, సాయంకాలం వున్నవాళ్లు ప్రైవేట్లు చూసుకొని రాత్రి రావటమూ రామయ్య దినకార్యక్రమం సాధారణంగా జరిగే నరసమ్మ హంగామాతో పనులు పూర్తిచేసుకుని మరి ఆలోచించుకోటానికేనా సావకాశం లేకండా అలిసిపడుకోవటమూ జరిగేది

'శకుంతల! అక్షరాలా దాని తల్లిపోలికే అది' రామయ్య సగంలో ఆరిపోయిన బీడి మళ్ళా అంటించుకుంటూ అనుకున్నాడు మొదటిభార్యని తలుచుకునే టప్పటికల్లా ఏదో పెద్దరాయి గుండెలమీద ఉన్నంత బాధపడ్డాడు "పాపం! అది తనకేం లేకపోయినా నాగరించే తంటాలు పడేది పిల్లకి ముద్దుగా శకుంతలా అని పేరుపెట్టుకుంది ఎంత సాత్వీకం మనిషి! ఆరోసంవత్సరంవరకూ ఏడు మల్లెపువ్వుల ఎత్తుగా శకుంతల్ని పెంచింది! అది పోయింది! నాఖర్మ కాలింది" విచారంతో నయనాలు చెమ్మగిల్లినై! పాపం! బడిపంతులు రామయ్య జీవితంలో నరసమ్మ ఓ పెద్ద తుపానుగా కూర్చుంది ఇంట్లో కాలు పెట్టింది రామయ్య జీవితంలో తీరని అశాంతిని రేకెత్తించింది తన ప్రథమకళత్ర చిహ్నంగా ప్రేమతో చూసుకుంటున్న శకుంతల్ని చీటికీ మాటికీ కసరేది అలాగే పెరిగింది పెద్దదయేవరకూ రామయ్యపంతులు బడిలోనే, నరసమ్మకు యిష్టం లేకపోయినా చదివింది అలే యిప్పటికీ అనుకుంటాడు రామయ్య జీవితంలో తన కూతురుకి యిచ్చినది అజ్ఞానం మాత్రమే అని తన బడిలోనే చదువుకుంటున్న అప్పారావుతో స్నేహంగా తిరిగినా వప్పుకునేవాడు చూసీ చూడనట్లు వూరుకునేవాడు నరసమ్మ చూసినప్పుడల్లా అనేది రామయ్యమీద విరుచుకుపడుతూ, యీడొస్తూన్న పిల్ల పక్కింటివాడితో మాట్లాడుతే లోకం ఏమనుకుంటుందండీ అని ఒక్కొక్కప్పుడు రామయ్యకి తెలీకుండా —,

"ఓసి కుంతకుండా! వాడిమాట ఎత్తుతే వళ్లు చీరేస్తా అని మొత్తేదికూడా అలాగే పెరిగింది శకుంతల! చదువుకొని పట్నం వెళ్లాడు అప్పారావు యిక పెళ్లివిషయంలోనే వచ్చింది పెద్దచిక్కు నరసమ్మ చిన్నతమ్ముడు వెంకటావధాన్లకి యిమ్మంటుంది రామయ్యతో రోజూ కంచంలో అన్నంపెట్టి ఇదేమాట అనేది "మా చిన్నతమ్ముడుకి కుంతిని యిస్తేనేమండి! నిక్షేపంలా వైదికం చేస్తూ రోజుకి రెండూమూడు గడిస్తున్నాడు అన్నీ కలిసి ఓ ఎకరంన్నర కట్నం కింద యిద్దాం! మరి మా నాన్న ఎలాగా లేడాయె చిన్నవాణ్ణి యింగిలీసు చదవయ్యాలని మా అమ్మ సరదాపడుతూంది ఆ రెండూ మనం తీర్చాల్సినవి"

రామయ్యవిన్నట్టే రెండు నెలలు గడిపాడు మూడో అట్లఎంతినాటిరాత్రే పెద్ద గొడవ జరిగింది తన తమ్ముడికి ఎకరంన్నర భూమితో శకుంతలని యిచ్చితీరాలని లేకపోతే నుయ్యోగొయ్యో చూసుకుంటాననీ కూర్చుంది నరసమ్మ రాగాలు పెరిగాయ్. శకుంతల అభిప్రాయ మేమన్నట్టు ఆమెకేసి చూశాడు, పాపం! భవిష్యత్తు భయంకరరూపం తలుచుకుంటూ వెక్కి వెక్కి ఏడుస్తోంది ఉండబట్టలేక అన్నాడు, "అది చూడు! ఎలా ఏడుస్తోందో! దానికి యిష్టంలేని సంబంధం ఎలా చేయటం చెప్పు! అయినా అంతకట్నం ఎలా యిచ్చుకోటం? ఉన్న నాలుగెకరాల్లోనూ కట్నంక్రింద యిచ్చే ఎకరంన్నరా పోతే మనగతేం కాను!" నరసమ్మ తన శక్తి వంచన లేకుండా అట్టహాసంచేసింది ఆరోజు మొదలు మూడు రాత్రులూ పగళ్లూకూడా నిద్రాహారాలు లేకుండా ఏడుస్తూనే కూర్చుంది అవకాశం చిక్కించుకుని కేశిగాణ్ణి బాదేశేది. యింటికి భరించలేని బాధగా ఏర్పడింది. రామయ్య కృంగిపోయాడు మరేంచేయ లేక పోయాడు

'సరే' అన్నాడు అంటూనే తన కూతురు జీవితాన్ని కోసేసినట్టు బాధ పడ్డాడు అయినా నరసమ్మపోరు తగ్గిందని సమాధాన పడ్డాడు ఆనాటినుంచీ శకుంతలలో రోజురోజుకీ కాంతి తగ్గిపోయింది కళ్లు లోతుకు పోయాయి వివాహ మహోత్సవ ముహూర్తం దగ్గరపడతున్నకొద్దీ శకుంతలబాధ, కూతుర్ని చూసి రామయ్యపంతులు ఆరాటం పెరుగుతున్నాయి పెళ్లి హడావిడి యావత్తూ నరసమ్మ చేతులు మీదుగా స్వయంగా జరుపుతోంది అక్క బాధ చూసి కేశిగాడు "అమ్మా అక్క ఏడుస్తోందే" అంటే వాడివీపుగూడా పగిలేది

అప్పారావు శలవలకని పట్నంనుంచి వచ్చాడు అంతే వాళ్ళ తమ్ముడిద్వారా శకుంతల నరక యాత్రాసన్నాహం గురించి విన్నాడు

పెళ్లి రేపనగా శకుంతల కనిపించలేదు శలవలు పూర్తికాకముందే అప్పారావూ వెళ్లిపోయాడు ఉదయానికల్లా ఊరంతా పాక్కిపోయింది నరసమ్మ యింటిపరువూ ప్రతిష్టా, సంసార మర్యాదా ఆచారమూ అన్నీ మంటగలిపి ఆ కొపవెధవ అప్పారావు గాడితో కుంతిముండ లేచిపోయిందని గోలపెట్టింది వెంటనే పోలీసులకి కబురు చేయమనీ పట్నంవెళ్లి వాకబుచేసి ఏడు సముద్రాలు దాటైనా పెడపట్టుకు లాక్కురమ్మనీ రామయ్యపంతుల్ని నమిలేసింది "సరే" అన్నాడు సాంఘిక మర్యాద మంట గలిసిందని బాధపడుతూనే వున్నాడు అయినా తన కూతురు ఓగుడి బండనుంచీ, నరకంనుంచీ తప్పించుకుందనీ, తనకి శక్తిలేని కట్నంబాధ తప్పిందనీ, తను కాకపోయినప్పటికీ శకుంతలైనా సంస్కారిగా బ్రతికిందనీ మనస్సులోనే సంతోషించాడు అప్పటినించీ యిప్పటివరకూ గడిచిన అయిదు సంవత్సరాల్లోనూ నరసమ్మ రోజూ కుంతిని పతికి తీసుకవచ్చి ఊరేయమనటం, తను సరే అని వూరుకోవటం, ఆపైన నరసమ్మహంగామా, అప్పారావుకీ, తన కూతురుకీ మనస్సులోనే దీవనలు సమర్పించుకొని పక్కచేరుకోవటమూ దినకార్యక్రమంగా పరిణమించింది

కొసవరకూ కాల్చినబీడీని పారవేయటానికి రామయ్య వీధిలోకి వచ్చాడు జట్కాబండి ఆగి అందులోంచి ఓయువతి దిగుతూనే "నాన్నా" అంది వెనకాలే అప్పారావుకూడా నమస్కారం "రామయ్యగారూ" అన్నాడు తన కళ్ళనే నమ్మలేకపోయాడు రామయ్య పంతులు! శకుంతల, అప్పారావు!! అయిదేళ్ళతరవాత! "రాఅమ్మా! లోపలికిరా బాబూ అప్పారావు!" అన్నాడు అలా అనేశాడేకాని లోపల అన్నంతింటూన్న నరసమ్మ జ్ఞాపకంవచ్చేసరికి "దాన్ని పట్టి తీసుకువచ్చి ఉరితీయండన్న" మాటజ్ఞాపకంవచ్చి వాతాసడై వణికిపోయాడు!

శకుంతల దగ్గరకొచ్చి అంది "కులాసాగావున్నావా నాన్నా కేశిగాడు చదువుకుంటున్నాడా! బండవెధవ, చిన్నప్పుడు చూశాన"

"ఆ!" రామయ్య నరసమ్మకి వినపడుతుందేమో అన్నంత మెల్లిగా అన్నాడు "అయితే ఏంజేస్తున్నావ్ అప్పారావూ! యిద్దరూ కులాసాగా వుంటున్నారా?"

"లిప్టన్ ఏజన్సీ తీసుకున్నానండి మదరాసులోనే వుంటున్నాం"

బండివాడు అన్నాడు "బాబయ్యా" అని యివ్వాల్సిన డబ్బులగురించి జ్ఞాపకం చేస్తూ అప్పారావు యిచ్చిన అరణాలు తీసుకొని సరిపోదని "అయితే స్టేషనుదగ్గర్నుంచి యిక్కడికి అర్ధరూపాయి తక్కువకి కట్టరండి" అని గట్టిగా కేకలేయటం ప్రారంభించేసరికి తింటూన్న అన్నంఅలానే వుంచి "ఎవరండీ' అని వీధిగుమ్మం దగ్గరకివస్తూన్న నరసమ్మని చూసి రామయ్యపంతులుకి గుండె ఆగిపోయినంత పని జరిగింది మృత్యువాత పడబోతూన్నవానిలా భయంతో కంపితుడైనాడు ఆ చీకటిలో తన అవస్త నరెవ్వరూ గుర్తించటం లేదుగదా అనుకుని సంతృప్తి చెందాడు వీధిగుమ్మం దగ్గరికొచ్చి నరసమ్మ "ఎవరువారు"అంది కాలు ముందుకు వేస్తూ శకుంతల "పిన్నీ-నేను-శకుం " మాట పూర్తికాలేదు గుమ్మందాటుతూ "ఆసిముండా! నువ్వటే! సిగ్గులేదూ! ఏముఖం పెట్టుకొచ్చావ్? ఆచారం గౌరవం అన్నీ వదిలి లేచిపోయిన సోకేలాముండవి మళ్లీ రావటానికి కాళ్లెలా వచ్చాయే-పైగా సిగ్గులేకుండా "పిన్నీ" అంటున్నావు అడుగు ముందుకేశావంటే కాలు విరగేస్తా అదుగో-వీడూ వచ్చాడూ ఏవఁయ్యా! సిగ్గులేదూ! తాహతూ గౌరవం అక్కర్లేదూ-కులవిచక్షణ అక్కర్లేదూ చదువట! మంటగలిపిరి! ఒకళ్ళ సంసారంలో బొగ్గులు పోయటమా"

అప్పారావూ, శకుంతలా నిర్విణ్ణులైపోయారు అప్పారావు ముందర్నుంచీ చెప్పినా వినని శకుంతలకి యిప్పుడు బాగా అర్థమైంది వారి దుర్భర అవస్త గ్రహించాడు రామయ్యపంతులు నిద్రపోతూన్న కేసిగాడు అమ్మాఅంటూ లేచివచ్చాడు నరసమ్మ మండిపోతోంది తనకసి అంతా కక్కబోస్తూ చూడు వెధవా! అక్కయ్యే అంటూ తగలబడుతున్నావు రోజూ! అదిగో ముండ!

రామయ్యకి కోపం అరికాలునుంచి నెత్తికెక్కింది దీని వెధవనోరు అణచలేకపోతే ఎందుకూ తనమగతనం! అనుకున్నాడు కేశిగాడు సంబరపడుతూ "అక్కయ్యా" అంటూ గుమ్మందాటాడు. వీపుమీద దభేల్న చరిచింది నరసమ్మ చరస్తూ" దానిపేరెత్తి కబిలావంటే నరుకుతాను అపాత్రుడా!" అని ఉరిమింది

కేశిగాడు కెవ్వనకేకపెట్టాడు "బుద్ధిలేదూ వాణ్ణెందుకూ కొడతావు! నోరు మూసుకో!"అన్నాడు పెద్దప్రయత్నంమీద గడ్డకట్టుకున్న తనకోపాన్ని ద్రవింపచేస్తూ. రాగాలు పెడుతూ అలకపాన్పు చేరుకుంది నరసమ్మ కుత్రాణ్ణి సముదాయిస్తున్నాడు రామయ్య వచ్చినబండి వచ్చినట్టుగానే వెనక్కి తిరిగి వెళ్ళిపోతూన్న వాళ్ళని ఆగమనాలో వద్దనాలో తెలీనిస్థితిలో రామయ్యపంతులు సతమతమౌతూ కేశిగాణ్ణి యథాస్థానంలో పడుకోపెట్టి "పడుకో వెధవా! నీ ఖర్మా నా ఖర్మా యిలా కాలింది!" అని ఏణుక్కుంటూ జేబులోంచి బీడీతీసి ముట్టించాడు అలకపాన్పు మీంచే నరసమ్మ అమ్మశక్తిలా శోకాలు తీస్తూ "నన్నే తిట్టండి కొపవెధవతో లేచిపోయిన కూతుర్ని వెనకేసుకొని - మరినన్ను తిట్టటానికే మావాళ్లు మీకుయిస్త" అంటో వక్కివెక్కి ఏడుస్తోంది "అక్కయ్యా" అంటూ ఏడ్చిఏడ్చి వెక్కిపెడుతూ అలానే నిద్రపోయాడు కేశిగాడు తలుపులు బార్లాతీసివున్నై రామయ్యపంతులు తన అసమర్థతకి దూషించుకుంటూ అప్పారావునీ శకుంతలనీ మనస్సులోనే చిరంజీవులుగా దీవించుతూ కునుకుతీశాడు

సందుచివారి నూనికంటే నీళ్లెక్కువ తాగిన వీధి దీపంగ్రుడ్డిగా ఖాళీ అరుగులకేస కన్నునిలిపింది!! ★

ఎనిమియాక్యూర్
ఇదిపాండువ్యాధినివారణ రక్తవృద్ధి
నిచ్చుటలో అద్వితీయమైనది.
ధన్వంతరి ఔషధాలయము, కాకినాడ